ఆకాశవాణి హైదరాబాద్ కేంద్ర

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 20.01.2026 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. 2032 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 200 బిలియన్ డాలర్లకు రెట్టింపు చేసేందుకు భారత, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాలు అంగీకరించాయి.
2. పరిశ్రమ మద్దతుతో కూడిన ప్రాజెక్టుల కోసం రీసెర్చ్, డెవలప్‌మెంట్ అండ్ ఇన్నోవేషన్ (RDI) నిధుల మంజూరు ఈ నెలాఖరు నాటికి ప్రారంభమవుతుంది.
3. విమాన ఛార్జీల్లో అనూహ్యమైన హెచ్చుతగ్గుల వస్తే తాను జోక్యం చేసుకుని తీరతామని సుప్రీంకోర్టు ప్రకటించింది.
4. డబ్ల్యూపీఎల్ క్రికెట్‌లో ఈరోజు జరిగే మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ ముంబై ఇండియన్స్ వడోదరలో తలపడనున్నాయి.

--------------------------------

**MEA BRIEFING-PM UAE**

2032 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 200 బిలియన్ డాలర్లకు రెట్టింపు చేయడానికి భారతదేశం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) అంగీకరించాయి. నిన్న న్యూఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ యూఏఈ అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్‌ల మధ్య ప్రతినిధి స్థాయి చర్చల సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో రక్షణ, అంతరిక్షం, ఇంధనం, ఆహార భద్రత రంగాలలో భారత్–యూఏఈ మధ్య పలు ఒప్పందాలు కూడా కుదిరాయి. సమావేశం గురించి మీడియాకు వివరిస్తూ.. విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక రక్షణ భాగస్వామ్యంపై ఫ్రేమ్‌వర్క్ ఒప్పందాన్ని పూర్తిచేయడానికి అవగాహన పత్రం పై సంతకాలు జరిగాయని తెలిపారు. అంతరిక్ష మౌలిక సదుపాయాల అభివృద్ధి, వాణిజ్యీకరణపై సంయుక్త కార్యక్రమాలకు

సంబంధించిన పత్రం పై కూడా సంతకాలు జరిగాయని ఆయన చెప్పారు. భారత్‌కు చెందిన హెచ్‌పీసీఎల్ (HPCL) యూఏఈకి చెందిన ADNOC Gas మధ్య అమ్మకాలు–కొనుగోలు ఒప్పందం కుదిరిందని మిస్రీ పేర్కొన్నారు. అలాగే భారత్‌లో సూపర్‌కంప్యూటింగ్ క్లస్టర్ ఏర్పాటు చేయడానికి కూడా ఇరు దేశాలు అంగీకరించాయని తెలిపారు. అంతర్జాతీయ విమానాశ్రయం, పైలట్ శిక్షణ పాఠశాల, స్మార్ట్ అర్బన్ టౌన్‌షిప్, రైల్వే కనెక్టివిటీ ఇంధనం మౌలిక సదుపాయాలకు సంబంధించిన ప్రాజెక్టులకు సంబంధించి గుజరాత్ లోని ధొలేరాలో ఒక ప్రత్యేక పెట్టుబడి ప్రాంతం గురించి కూడా ఒక బహిరంగ ఒప్పందం జరిగింది. అబుదాబీలో 'హౌస్ ఆఫ్ ఇండియా' ఏర్పాటు చేస్తారని, భారతీయ కళలు, వారసత్వం పురావస్తు సంగ్రహాలయంతో పాటు ఇతర సాంస్కృతిక అంశాలతో కూడిన ఒక సాంస్కృతిక కేంద్రంగా ఉండనుందని విదేశాంగ కార్యదర్శి చెప్పారు.

**NSD**

**----------------------------**

**JITENDRA- RDI**

పరిశ్రమ మద్దతుతో కూడిన ప్రాజెక్టుల కోసం రీసెర్చ్, డెవలప్‌మెంట్ అండ్ ఇన్నోవేషన్ (RDI) నిధుల మంజూరు ఈ నెలాఖరు నాటికి ప్రారంభమవుతుందని కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి డా. జితేంద్ర సింగ్ తెలిపారు. న్యూఢిల్లీలో సైన్స్ కార్యదర్శుల సమీక్షా సమావేశానికి అధ్యక్షత వహించిన డా. సింగ్, పరిశోధన అభివృద్ధిలో ప్రైవేట్ రంగ భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడం ఈ RDI పథకం ప్రధాన లక్ష్యమని అన్నారు. ట్రాన్స్‌లేషనల్ రీసెర్చ్‌కు మద్దతు ఇవ్వడంతో పాటు ప్రభుత్వ పరిశోధనా సంస్థలు, స్టార్టప్‌లు పరిశ్రమల మధ్య మరింత బలమైన అనుసంధానాన్ని కల్పించేందుకు కూడా ఈ పథకాన్ని అమలు చేస్తారని మంత్రి తెలియజేశారు. గత సంవత్సరం కేంద్ర మంత్రివర్గం ఆమోదించిన రీసెర్చ్, డెవలప్‌మెంట్ అండ్ ఇన్నోవేషన్ పథకంలో సాధించిన ప్రగతి గురించి సమావేశంలో మంత్రికి వివరించారు. ప్రైవేట్ రంగ ఆధ్వర్యంలో జరిగే పరిశోధన ఆధునీకతను మరింత వేగవంతం చేయడానికి 1 లక్ష కోట్ల రూపాయలతో చేపట్టిన రీసెర్చ్, డెవలప్‌మెంట్ అండ్ ఇన్నోవేషన్ ఫండ్ కింద, టెక్నాలజీ

డెవలప్‌మెంట్ బోర్డు బయోటెక్నాలజీ ఇండస్ట్రీ రీసెర్చ్ అసిస్టెన్స్ ఏర్పాటు చేసేందుకు కూడా శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రిత్వ శాఖ ఆమోదించిందని పేర్కొన్నారు.

**NSD**

**---------------------------**

**BJP**

భారతీయ జనతా పార్టీ (బీజేపీ) వర్కింగ్ ప్రెసిడెంట్ నితిన్ నబీన్ పార్టీ కొత్త అధ్యక్షుడిగా ఎన్నికకానున్నారు. పార్టీ జాతీయ రిటర్నింగ్ అధికారి డా. కె. లక్ష్మణ్, బీజేపీ జాతీయ అధ్యక్ష పదవికి నితిన్ నబీన్ పేరు మాత్రమే ప్రతిపాదించారని ప్రకటించారు. అయితే, ఆయనను కొత్త జాతీయ అధ్యక్షుడిగా ఎన్నిక చేసినట్లు అధికారిక ప్రకటన ఈ రోజు వెలువడనుంది. నితిన్ నబీన్‌కు అనుకూలంగా జాతీయ అధ్యక్ష పదవికి మొత్తం 37 సెట్‌ల నామినేషన్ పత్రాలు అందాయని డా. లక్ష్మణ్ తెలిపారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీతో పాటు బీజేపీ పార్లమెంటరీ పార్టీ బోర్డు ఇతర సభ్యులు జాతీయ అధ్యక్ష పదవికి నితిన్ నబీన్ పేరును ప్రతిపాదించారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు పార్టీ జాతీయ కౌన్సిల్ రాష్ట్ర కౌన్సిళ్ల ప్రతినిధులతో కూడిన ఎలక్టోరల్ కాలేజ్ ద్వారా ఎన్నిక చేయబడతారు. ప్రస్తుతం ఈ పదవిని కేంద్ర మంత్రి జగత్ ప్రకాశ్ నడ్డా నిర్వహిస్తున్నారు. 2019లో బీజేపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులై, అనంతరం జనవరి 2020 జనవరిలో అప్పటి అధ్యక్షుడు అమిత్ షాను అనుసరిస్తూ ఏకగ్రీవంగా పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.

**NSD**

**---------------------------**

**INTERMINISTERIAL MEETING**

కేంద్ర మంత్రులు భూపేందర్ యాదవ్, నితిన్ గడ్కరీ, మనోహర్ లాల్ జీ. కిషన్ రెడ్డి న్యూఢిల్లీలో జరిగిన అంతర్మంత్రిత్వ సమావేశంలో పాల్గొని ఈ-వ్యర్థాల (ఈ-వేస్ట్) నుంచి క్రిటికల్ మినరల్స్ పునరుద్ధరణకు సంబంధించి చర్చలు జరిపారు. ఈ చర్యలు చేపట్టేందుకు అవసరమైన సమన్వయం గురించి ఉత్పత్తిదారుల బాధ్యత గురించి ప్రధానంగా ఈ సమావేశంలో చర్చించినట్లు మంత్రి మంత్రి భూపేందర్ యాదవ్, సోషల్ మీడియా పోస్టులో

తెలియజేశారు. నగరాల్లో ఎలక్ట్రానిక్ వ్యర్థాల నిర్వహణకు సంబంధించిన విధానాలు జాతీయ రహదారుల కోసం పాత డంప్‌సైట్ల నుంచి లభించే వ్యర్థ పదార్థాల పునర్వినియోగాన్ని కూడా ఈ సమావేశంలో సమీక్షించారని తెలియజేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతిపాధించిన 'మిషన్ లైఫ్‌స్టైల్ ఫర్ ఫారెవర్' (LiFE) కార్యక్రమానికి అనుగుణంగా ఈ వ్యర్థ పదార్థాల గురించి సమావేశం నిర్వహించినట్లు మంత్రి చెప్పారు.

**NSD**

---------------------------

**VAISHNAW-BULLET TRAIN**

ముంబై–అహ్మదాబాద్ బుల్లెట్ ట్రెన్ ప్రాజెక్టు ఓవర్‌హెడ్ ఎలక్ట్రిఫికేషన్ మాస్టుల ఏర్పాటు పనులు కారిడార్ వెంబడి నిరంతరంగా సాగుతున్నాయని, ఈ ప్రాజెక్టులో స్థిరమైన ప్రగతి సాధిస్తున్నట్లు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. సోషల్ మీడియాలో ఈ విషయం తెలియజేస్తూ ఆయన... భారత్దేశంలో తొలి హైస్పీడ్ రైలు వ్యవస్థకు ఎలక్ట్రిక్ ట్రాక్షన్‌ను అందించే దిశగా ఈ ఏర్పాటు ఒక ముఖ్యమైన అడుగని అన్నారు. అలాగే 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమం కింద భూమిపైన కూడా పనులు కూడా నిరంతరంగా అమలవుతున్నాయని తెలియజేశారు.

**NSD**

---------------------------

**SC - AIR FARE**

విమాన ఛార్జీల్లో అనూహ్యమైన హెచ్చుతగ్గుల విషయంలో తాము జోక్యం చేసుకుంటామని సుప్రీంకోర్టు తెలిపింది. పండుగల సమయంలో విమాన టికెట్ల ధరలు అధికంగా పెరగడాన్ని కోర్టు తీవ్రంగా పరిగణించింది. ప్రజాహిత పిటిషన్ పై ఇందుకు సంబంధించి విచారణ జరిపిన న్యాయమూర్తులు జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం, ఎయిర్‌లైన్స్ విమాన ఛార్జీలను అధికంగా పెంచడాన్ని "దోపిడీ"గా అభివర్ణించింది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం పౌర విమానయాన డైరెక్టర్ జనరల్ (డీజీసీఏ) తమ జవాబులు దాఖలు చేయాలని ఆదేశించింది. ప్రైవేట్ ఎయిర్‌లైన్స్ సంస్థలు విధించే విమాన ఛార్జీల అనుబంధ రుసుముల్లో అనూహ్యమైన మార్పులను నియంత్రించేందుకు నియంత్రణ

మార్గదర్శకాలు రూపొందించాలని కోరుతూ ప్రజాహిత పిటిషన్ దాఖలు చేశారు. కేంద్రం తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ అనిల్ కౌశిక్ సమాధానం దాఖలు చేసేందుకు గడువు కోరడంతో, ఫిబ్రవరి 23కి తదుపరి విచారణ కోసం సుప్రీంకోర్టు వాయిదా వేసింది.

**NSD**

----------------------------

**J&K- WEATHER**

ఎల్లుండి నుంచి ఈ నెల 28వ తేదీ వరకు జమ్మూ కశ్మీర్ పరిసర ప్రాంతాల్లో తీవ్రమైన మంచుపాతం ఉండవచ్చునని భారత వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసింది. పశ్చిమ దిశ నుంచి అలజడి నెలకొనే అవకాశం ఉందని దాని ప్రభావంతో విస్తృతంగా వర్షాలు మంచు కురిసే అవకాశం ఉండగా, కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కూడా కురవచ్చని వాతావరణ శాఖ హెచ్చరించింది. జనవరి 22వ తేదీ నుంచి 24వ తేదీ వరకు ఒక పశ్చిమ తుపాను 23వ తేదీ నుంచి మరో ఐదు రోజుల పాటు ఈ పశ్చిమ తుపాను ప్రభావం ఉంటుందని కూడా వాతావరణ శాఖ హెచ్చరించింది. వాతావరణ కారణంగా అనేక చోట్ల విమాన సేవలకు, రైలు సేవలకు అంతరాయం కలగవచ్చని, ముఖ్యంగా జమ్ము, శ్రీనగర్ జాతీయ రహదారి పర్వత ప్రాంతాల్లో ఇతర ప్రధాన రహదారుల్లో కూడా ట్రాఫిక్ ప్రబావితం అయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

**NSD**

----------------------------

**SPAIN TRAIN COLLISION**

స్పెయిన్‌లో దక్షిణ ప్రాంతంలో రెండు హైస్పీడ్ రైళ్ల ఢీకొన్న ఘటన ప్రమాదంలో కనీసం 40 మంది మృతి చెందగా, మరెందరో గాయపడ్డారు. అడాముజ్ పట్టణం సమీపంలో ఒక హైస్పీడ్ రైలు పట్టాలు తప్పి పక్కనే ఉన్న మరో ట్రాక్‌పై పడిపోవడంతో ఈ ప్రమాదం జరిగినట్లు రైలు నెట్‌వర్క్ నిర్వాహకులు తెలియజేశారు. ఎదురు నుంచి వస్తున్న రెండో రైలు డీకొట్టి పట్టాలు తప్పిందని కనీసం 73 మంది ఈ సంఘటనలో గాయపడ్డారని అధికారులు చెప్పారు. బోగీల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు సహాయక బృందాలు నిరంతరం ప్రయత్నాలు కొనసాగిస్తున్నాయి.

**NSD**

---------------------------

**REV. NT. WPL - CRICKET RESULT**

మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) క్రికెట్‌లో, వడోదర లో నిన్న జరిగన  మ్యాచ్ లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు 61 పరుగుల తేడాతో గుజరాత్ జెయింట్స్‌ను ఓడించింది. ఈరోజు జరిగే మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ ముంబై ఇండియన్స్ వడోదరలోనే తలపడనున్నాయి. ఈ మ్యాచ్ సాయంత్రం 7.30 గంటలకు ప్రారంభమవుతుంది.

**NSD**

---------------------------

**SJ** **MP-I**

**20.01.2026**

**INTERMINISTERIAL MEETING**

Union Ministers Bhupender Yadav, Nitin Gadkari, Manohar Lal, and G Kishan Reddy have attended an inter-ministerial meeting in New Delhi to deliberate the issues of convergence for recovery of critical minerals from e-waste, and Extended Producer Responsibility. In a social media post Mr Yadav said that they also reviewed the handling of electronic waste in cities and the reuse of inert material from legacy dumpsites for National Highways. The Minister further said the meeting follows on Prime Minister Narendra Modi's efforts to encourage Mission Lifestyle for Forever (LiFE), which encourages environmentally-friendly lifestyle. He highlighted that under Mission LiFE, management of e-waste is one of the seven principles of a sustainable life. The others being - Save Energy, Save Food, Save Water, No to Single-Use Plastic, manage Waste and adopt Healthy Lifestyles.

**CB/SAKLEN/0439/HRS**

**SKS** **NP-I** **19.01.2026**

**JITENDRA- RDI**

Science and Technology Minister Dr. Jitendra Singh today said that Research Development Innovation (RDI) funding for industry-backed projects will start by the end of this month. Chairing the Science

Secretaries' review meeting in New Delhi, Dr Singh said that strengthening private sector participation in research and development remains a key objective of the RDI framework. He added that the scheme is intended to support translational research and facilitate stronger linkages between public research institutions, startups and industry. During the meeting, the Minister was also briefed on the progress of the Research, Development and Innovation scheme which was approved by the Union Cabinet last year. The Department of Science and Technology has approved the Technology Development Board and the Biotechnology Industry Research Assistance Council as the first Second-Level Fund Managers under the Research, Development and Innovation Fund, a 1 lakh crore rupees initiative to catalyse private sector-led research and innovation.<>

**SHIVANG/SAUMYA/2134 HRS**

**SJ** **MP-I**
**20.01.26**

**SC - AIR FARE**

The Supreme Court said it would interfere with the unpredictable fluctuations in airfares and flagged the exorbitant rise during festivals. Hearing a PIL, a bench of Justices Vikram Nath and Sandeep Mehta termed the exorbitant rise of airfares by airlines as exploitation and asked the Centre and the Directorate General of Civil Aviation (DGCA) to file their replies. A PIL filed to seek binding regulatory guidelines to control the unpredictable fluctuations in airfare and ancillary charges imposed by private airlines. The top court listed the matter for further hearing on February 23 after Additional Solicitor General Anil Kaushik sought time to file a reply on behalf of the Centre.

**<><><>**

**VIKAS/NET/0453**

**SJ** **MP-I**
**20.01.2026**

**BJP - NEW PRESIDENT**

Bharatiya Janata Party, BJP Working President Nitin Nabin is set to become the new President of the Party. Party National Returning Officer, Dr. K. Laxman announced that only the name of Nitin Nabin was proposed for the post of National President of BJP. However, the formal announcement for his election as new National President will be made today. Dr Laxman informed that all 37 sets of nomination papers were received in favour of Nitin Nabin for the post of National President. On scrutiny, all sets of Nomination Papers were found to be duly-filled up in the required format and were valid.

BJP National President J P Nadda, Union Ministers Amit Shah, Rajnath Singh, Nitin Gadkari, and other members of the BJP's Parliamentary Party Board proposed the name of Nitin Nabin for the post of National President. BJP National President JP Nadda, Union Ministers Amit Shah, Rajnath Singh, Nitin Gadkari, and other members of the BJP's Parliamentary Party Board proposed the name of Nitin Nabin for the post of National President.

The BJP's national president is elected by an electoral college comprising representatives from the party's national council and state councils. At present, the post is held by Union Minister Jagat Prakash Nadda. Mr Nadda was appointed as the BJP's National Working President in June 2019 and was later elected unopposed as party president in January 2020, succeeding then President Amit Shah.

**<><>CB/ ANUPAM 0450/HRS**

**SJ** **MP-I**
**20.01.2026**

**MEA BRIEFING-PM UAE**

India and United Arab Emirates (UAE) have agreed to double bilateral trade to two hundred billion dollars by 2032. The decision was taken during the delegation level talks between Prime Minister Narendra Modi and President of the United Arab Emirates Sheikh Mohamed bin Zayed Al Nahyan in New Delhi yesterday. During the meeting, several agreements

were also signed in the fields of Defence, Space, Energy and Food Safety between India and UAE. Briefing Media about the outcomes of the meeting, Foreign Secretary Vikram Misri informed that a letter of intent was signed to conclude a framework agreement on strategic defence partnership between both countries. He added that a letter of intent was also signed on joint initiatives on space infrastructure development and its commercialisation. Mr Misri noted that both nations also signed sales and purchase agreement between HPCL India and Adnoc Gas UAE. He said that India and UAE have agreed for establishment of a supercomputing cluster in India.

**BYTE-VIKRAM MISRI**

**<https://x.com/ANI/status/2013258854579179588?s=20>**

Foreign Secretary also informed that a letter of intent was also signed on the UAE's participation in the development of special investment region in Dholera, Gujarat. He added that this is a mega partnership that will look at the establishment of international airport, pilot training school, smart urban township, projects related to railway connectivity and energy infrastructure. He noted that both countries will promote bilateral civil nuclear cooperation. Mr Misri also informed that First Abu Dhabi bank and DP world will set up their offices and operations in GIFT city Gujarat. Foreign Secretary added that House of India will be established in Abu Dhabi which will be a cultural space consisting of a museum of Indian Art, Heritage, and Archaeology among others.

**BYTE-VIKRAM MISRI**

**<https://x.com/ANI/status/2013254494424125479?s=20>**

**SAKLEN/ANUPAM/0448/HRS**

**SJ** **MP-I**
**20.01.2026**

**VAISHNAW-BULLET TRAIN**

Railways Minister Ashwini Vaishnaw has said that the Mumbai-Ahmedabad Bullet Train project is witnessing steady progress with the installation of Overhead Electrification masts advancing along the corridor. In a social media post, Mr Vaishnaw said that the development marks an important step towards enabling electric traction for India's first high-speed rail system and reflects consistent on-ground execution under the 'Make in India' initiative.

**PRIYA/0436**

**SKS NP-II**

**19.01.2026**

**REV. NT. WPL - CRICKET RESULT**

In Women's Premier League, WPL Cricket, Royal Challengers Bengaluru defeated Gujarat Giants by 61 runs at BCA Stadium in the first clash of the Vadodara leg. Put to bat first, Royal Challengers Bengaluru scored 178 runs for six in the stipulated 20 overs. Gautami Naik was the top scorer for Bengaluru with 73 runs off 55 balls. While Richa Ghosh scored 27, skipper Smriti Mandhana made 26 runs. For Gujarat Giants, skipper Ashleigh Gardner and Kashvee Gautam scalped 2 wickets each.

Chasing a target of 179 runs, Gujarat Giants lost quick 3 early wickets for 5 runs in just 3 overs. They could manage to score only 117 for 8 in 20 overs. Ashleigh Gardner was the top scorer for the Gujarat Giants with 54 runs. For Royal Challengers Bengaluru, Sayali Satghare took 3 wickets while Nadine de Klerk scalped 2 wickets. Gautami Naik was adjudged the Player of the Match.

In **tomorrow's** fixture, Delhi Capitals will lock horns with Mumbai Indians at the BCA Stadium, Kotambi, Vadodara. The match will start at 7.30 pm.

The WPL 2026 is being conducted in a two-city format. After completing the Navi Mumbai leg of the tournament, all five teams have relocated to Gujarat for the second half of the competition.<>

**NET/0028 HRS**

**SJ::JAIRAJ MP-I**

**20.01.2026**

**J&K- WEATHER**

The India Meteorological Department (IMD) has warned of two

Western Disturbances likely to impact Jammu and Kashmir and adjoining areas between January 22 and 28, bringing widespread rain and snowfall, with heavy precipitation at isolated places. According to the advisory, the first and more intense system is expected to affect the region from January 22 to 24, with peak activity on January 23. The second disturbance, of moderate intensity, is likely to influence weather conditions from the night of January 26 till the forenoon of January 28, with peak impact on January 27. The advisory further warned of the possibility of landslides, mudslides and gusty winds likely to reach at speeds of 40 to 60 kmph at vulnerable locations.

The IMD has also cautioned that the weather activity may disrupt surface and air transport, including traffic on the Jammu-Srinagar National Highway and other major roads in higher reaches of the Union Territory. Travelers, tourists and transporters have been advised to plan their journeys accordingly. People living in snow-bound areas have been asked to avoid venturing into slippery and avalanche-prone zones. Farmers have also been advised to suspend irrigation, fertilizer application and chemical spray activities during the affected period.

**N. GULSHAN RAINA/JAMMU/MAIL/0607 HRS.**

**SJ** **MP-II** **20.01.2026**

**SPAIN TRAIN COLLISION**

In Spain, at least 40 people have been dead, and many others injured, following a collision between two high-speed trains in southern part. According to the rail network operator, the incident happened near the town of Adamuz, when a high speed train derailed and crashed onto a neighbouring track. A second train travelling in the opposite direction, also derailed. Emergency services said, at least 73 people were seriously injured, as rescue crews continue to remove people trapped in the derailed carriages. Emergency crews worked through the night to rescue survivors and recover bodies from the wreckage, which officials described as a mass of twisted metal. More than 40 people remain hospitalized, some in critical condition. Spanish Prime Minister Pedro Sánchez declared three days of national mourning as authorities launched an investigation into the cause, which remains unclear.

**NANDINI/NET/0612HRS**